BBC LEARNING ENGLISH

# How do I…?

## How do I talk about my childhood hobbies?

*This is not a word-for-word transcript.*

**సౌమ్య**

హాయ్! 'How do I…' కార్యక్రమానికి స్వాగతం. నేను సౌమ్య. ఇదిగో నాతో పాటూ Sam కూడా ఉన్నారు.

**Sam**

Hello, everybody. Welcome!

**సౌమ్య**

ఇవాల్టి ఎపిసోడలో మనం…మ్మ్ నేను చెప్పేకంటే, ఈ కింది సంభాషణ విని మీరే గెస్ చెయ్యగలరేమో చూడండి.

*A.I used to play football with my friends but now I don't.*

*B.I used to watch a lot of films when I was a child.*

*C.I didn't use to listen to music much when I was young.*

**సౌమ్య**

So, వాళ్లు తమ ఆసక్తి, అభిరుచుల గురించి మాట్లాడుకుంటున్నారు. ఇప్పటి అభిరుచులా లేక చిన్ననాటివా? రైట్! వాళ్ల చిన్నప్పటి అభిరుచుల గురించి చెప్తున్నారు.

**Sam**

Absolutely! Now let's have a look at the language they used.

**సౌమ్య**

Yes! ఇప్పుడు విన్న అన్ని వాక్యాల్లోనూ వాళ్లు తమ గత అలవాట్లు 'past habits' గురించి చెప్తున్నారు. వాళ్లు గతంలో క్రమం తప్పకుండా చేసిన ఏక్టివిటీస్ లేదా చెయ్యని ఏక్టివిటీస్ గురించి చెప్తున్నారు. ఇది వివరించడానికి వాళ్లంతా ఏ పదబంధాన్ని వాడారు? ఒకసారి మళ్లీ విందాం .

*I used to play football with my friends.*

*I used to watch a lot of films.*


© British Broadcasting Corporation 2018

**సౌమ్య**

గమనించారా? వాళ్లు గతంలో క్రమం తప్పకుండా చేసిన పనుల గురించి చెప్పడానికి 'used to' అని వాడారు.

**Sam**
Yes, and did you hear what we put *after* 'used to'?

**సౌమ్య**

Let's listen again! ఈసారి 'used to' తరువాత ఏ పదాలొస్తున్నాయో గమనించండి.

*I used to play football with my friends.*

*I used to watch a lot of films.*

**సౌమ్య**

ఏ పదాలొచ్చాయి? ప్రతీ వ్యక్తి 'used to' తరువాత క్రియాపదం వాడారు. 'Play' - ఆడడం, watch' – చూడడం. ఇక్కడ సాధారణ క్రియాపదాన్నే వాడాలి. 'Used to' అని వాడుతున్నాం కాబట్టి గతం గురించి చెప్తున్నామని అర్థమవుతుంది. కాబట్టి simple verb ని మాత్రమే వాడాలి.

**Sam**
Now, let's quickly practise the pronunciation together! The important thing to notice here is that we pronounce 'used to' together, not like it's two separate words. Repeat after me:

'used to'

'I used to…'

'I used to play football.'

'I used to watch films.'

**సౌమ్య**

Great! అయితే, వాళ్లల్లో ఒకరు కొంచం వ్యత్యాసంగా చెప్పారు. గమనించారా? అతను గతంలో చెయ్యని పని గురించి చెప్పారు. అతనెలా చెప్పాడో మళ్లీ విందాం.

*I didn't use to listen to music much.*


© British Broadcasting Corporation 2018

**సౌమ్య**

విన్నారా? అతను ‘use to’ కి ముందు ‘didn’t’ అని వాడారు. ‘Use to’ తరువాత మళ్లీ క్రియాపదాన్నే వాడారు. Simple!

**Sam**

Yes, it is! Let’s practise the pronunciation together. Repeat after me:

‘didn’t use to’.

‘I didn’t use to...’

‘I didn’t use to listen to music much.’

**సౌమ్య**

Thanks, Sam. మీకు మీ గత అభిరుచులు, అలవాట్ల గురించి ఇంగ్లిష్‌లో చెప్పడం వచ్చేసింది. ఇప్పుడు కొంత సాధన చేద్దాం. సరే, మీరు చిన్నప్పుడు ఎక్కువగా సినిమా చూసేవారు కాదు. దీన్ని ఇంగ్లిష్‌లో ఎలా చెప్తారు? ‘Watch’ అనే క్రియాపదాన్ని వాడండి. తరువాత మీ వాక్యాన్ని Sam చెప్పిన వాక్యంతో సరిపోల్చుకోండి.

**Sam**

I didn’t use to watch films.

**సౌమ్య**

Did you say the same? మీరు చిన్నతనంలో సంగీతం ఎక్కువగా వినేవారు. దీన్ని ఇంగ్లిష్‌లో ఎలా చెప్తారు? ‘Listen to music’ అని ఉపయోగించండి.

**Sam**

I used to listen to music.

**సౌమ్య**

Did you say the same? చివరిగా, చిన్నప్పుడు మీకు ఫుట్బాల్ బాగా ఆడే అలవాటు ఉండేది. ఇదెలా చెప్తారు? ‘Play football’ అని ఉపయోగించండి.

**Sam**

I used to play football.


© British Broadcasting Corporation 2018

**Sam**
Well done! Now you know how to talk about past habits, so find a friend and tell them about your childhood hobbies!

**సౌమ్య**

Good idea! Sam, what were your childhood hobbies?

**Sam**
Well, I used to play the piano…I used to read a lot… I didn’t use to watch much television…


© British Broadcasting Corporation 2018